క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కోదాడరూరల్ : కోదాడ మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సోమవారం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీఓ విజయశ్రీ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఎంపీపీ చింత కవితారాధా రెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని మండలంలోని ఎంపీటీసీ, సర్పంచ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

క్విజ్‌లో విద్యార్థుల ప్రతిభ


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కోదాడరూరల్ : హైదరాబాద్‌లోని అల్తాపూర్ ప్రీమియర్ పాఠశాలలో టాటా గ్రూప్ కం పెనీకి చెందిన నెక్సెస్ వారు 'ఇండికా' పైరుతో భారతదేశ చరిత్ర, సంస్కృతీ ప్రాముఖ్యతపై ఆదివారం రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో 85 పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. రాత పరీక్ష ద్వారా ఆరుగురు విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వ హించగా కోదాడ పట్టణ పరిధిలోని తేజ విద్యా లయానికి చెందిన విద్యార్థులు నోముల సృజన్ గుప్త, నవీన్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి తృ తీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి తెలిపారు. వీరికి ప్రిమియ అకాడమి ప్రిన్సిపాల్ మౌనిక ట్రోఫీ, సర్టిఫికెట్లను అందజేసినట్లు తెలిపారు.

గోపాలకృష్ణయ్యకు నివాళి

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో ఆదివారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గట్టు గోపాల్కృష్ణయ్య 74వ వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు గార్లపాటి రామిరెడ్డి, ఎస్‌కె.మ స్తాన్, కేశగాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, సర్దార్, సతీష్‌రెడ్డి, రామిరెడ్డి, జమాల్ షరీఫ్, జాని పాల్గొన్నారు.

ఘనంగా అఖండ జ్యోతి సంకీర్తన


సంకీర్తనలో ఓజో ఫౌండేషన్ చైర్మన్ రఘు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపా లెం మండలంలోని గుడిమల్కాపురంలో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ స్వామి వార్ల అఖండ జ్యోతి సంకీర్తన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవం లో ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు. ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానాన్ని రఘు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, కాకునూరి శివారెడ్డి, పోల్ల ఆది, రాంబాబు, శివశంకర్, శ్రీను, పులి గోపి, మాలదారులు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా చూడాలి


వినతిపత్రం అందజేస్తున్న కిశోర బాలికలు

ఆత్మకూర్ (ఎస్) : బాల్య వివాహాలు జరగకుం డా గ్రామ పంచాయతీలో తీర్మానం చేయాలని కోరుతూ మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకు ఆదివారం కిశోర బాలికలు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు శిరీష, భావన, స్వప్న, మనీషా, అర్చన, లక్ష్మీప్రియ, రేవతి, కళ్యాణి, అఖిల, ప్రీతి, స్వప్న, ఎంవీఎఫ్ మం డల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని మిద్దన పల్లి గ్రామానికి చెందిన గుడిసె సతీష్ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మృ తిచెందాడు. దీంతో అతడి స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరికపల్లి నగేష్, శ్రీనాథ్, పాల్గొన్నారు.

వరండాలోనే విద్యా బోధన

- రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో గదుల కొరత
- శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం
- 'మన ఊరు మన బడి'కి ఎంపిక చేయని అధికారులు


శిథిలావస్థకు చేరిన భవనం


రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లోని వరండాలో పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులు

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో వరండాలోనే పాఠాలు బోధిస్తు న్నారు. ఆ పాఠశాలలో సరిపడా గదులు లేక ఉపా ధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. కేవలం ఐదుల గదుల మాత్రమే ఉన్నాయి. అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా ఆ పాఠశాలను ×మన ఊరు –మన బడి పథకం॰ మొదటి విడుతలో ఎంపిక కాలేదు. ఆ గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు ఉన్నాయి. గ్రామంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల ఈ పథకానికి ఎంపికైంది.

పాఠశాలలో ఐదు గదులే

ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 5 తరగతి గదులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, సైన్స్ ల్యాబ్‌కు కలిపి మొత్తం 8గ దులు అవసరం ఉండగా కేవలం పాఠశాలలో అయిదు గదులే ఉన్నాయి. అవి కూడా దాదాపుగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర భయాందోళకు గురవుతు న్నారు. ఈ పాఠశాలలో మొత్తం 154 మంది విద్యా ర్థులు ఉన్నారు. గదులు కూడా సరిపడా లేక వరం డాలో రేకుల కింద తరగతులను నిర్వహిస్తున్నారు. ఈరేకుల గదికి కూడా ప్రహరీ లేదు. దీంతో పక్కను ఉన్న గ్రామ పంచాయతీకి నిత్యం ప్రజలు వస్తూ పోతుండడంతో విద్యార్థులు సరిగా పాఠాలు వినడ డంలేదు. దృష్టి అంతా అటువైపు వెళ్తుంది. మరుగు దొడ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. సరిపడా ఉపా ధ్యాయులు ఉన్నప్పటికీ సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికై నా స్పందించి ఈ పాఠశాలను మన ఊరు– మన బడికి ఎంపిక చేసి పాఠశాలలో నెలకొన్న సమస్య లను తీర్చాలని పలువురు ఉపాధ్యాయులు, విద్యా ర్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

భవనం శిథిలావస్థకు చేరింది



మా పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిం ది. మరుగుదొడ్లు కూడా మరుగునపడ్డాయి. మన ఊరు –మన బడి పథకం మొదటి విడతలో ఎంపిక కాలేదు. గదులు సరిపడా లేక వరండాలో రేకుల కింద కూర్చొబెట్టి పాఠాలు బోధిస్తున్నాం. దీం తో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బంది పడు తున్నారు. – గుజ్జుల నర్సింహారెడ్డి, హెచ్‌ఎం

కవులు, కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్


బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

కోదాడ : తెలంగాణ రాష్ట్రంలో కవులకు, కళాకారు లకు ప్రభుత్వం సముచిత స్థానం, గౌరవం ఇస్తుం దని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడలోని బాలుర పాఠశాల ఆవరణలో జరిగిన శ్రీవాగ్దేవి వాద్య సంగీత, కళా. నృత్య సంస్కృ సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన కళాకారులకు సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ కళాకారులు, కవులు పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. అనంతరం కళాకారులను సన్మాంచిన, ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో సంస్థ చైర్మన్ నాగేంద్రయాదవ్, శ్రీనివాస్, సదాశివరావు, నటి హంస, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచాలి


సమావేశంలో పాల్గొన్నరైస్ మిల్లుల యజమానులు, ఏఐటీయూసీ నాయకులు

హుజూర్‌నగర్ : నిత్యావసరాల ధరలకు అనుగుణం గా కూలి రేట్ల పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. రైస్ మిల్లుల యజమాన్యం, రైస్ మర్చంట్, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదివారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ రేట్లపై గతంలో చేసుకున్న ఒప్పందం కాలపరిమతి ముగిసినందున నూతన ఒప్పందంకోసం నోటీసులు ఇచ్చామ న్నారు. ఇరువర్గాల మధ్య చర్చలు సఫలం కాకపో వడంతో వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందిరాల వెంకటేశ్వర్లు, రైస్ మిల్లు యాజమానులు ముత్తినేని వెంకటేశ్వరరావు, చిన్నం శ్రీనివాస్, పునుగుపాటి వెంకటేశ్వరరావు, మేకపోతుల మట్టయ్య, చిన్నం సురేష్, నోముల సీతారామయ్య, కాసర్ల రంగయ్య, శంకర్, బద్రి, హమాలీ మేస్త్రీలు ఎల్ ధన మూర్తి, కె బక్కయ్య, డి వీరస్వామి, ఎస్ వెంకటేశ్వర్లు, గం గాధర్, సత్యం, నరసయ్య, మట్టయ్య పాల్గొన్నారు.

సాగునీటి కోసం ఆందోళన చేపడుతాం


సమావేశంలో మాట్లాడుతున్న పద్మావతి

మునగాల: కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె, మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్(ఎస్‌ఆర్‌సీపీ)ద్వారా సాగు నీటిని విడుదల చేయకపోతే రైతుల పక్షాన ఆం దోళన చేపడతామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హెచ్చరిం చారు. ఆదివారం ఆమె మండలంలోని కలకోవలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందేర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ చంద్రయ్య ఇంటిలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఆర్‌సీపీ ద్వారా సాగునీటిని పెన్‌పహాడ్, చివెంల, ఆత్మ కూరు మండలాలకు మళ్లించడంతో మోతె మండ లంలోని లాల్ తండా, సిరికొండ, నామవరం, రాఘవపురం, మోతె, కూడలి, బుర్కచెర్ల , సర్వారం గ్రామాల పరిధిలో సుమారు 1500వందల ఎక రాలు, నడిగూడెం, మునగాల మండల పరిధిలో మరో 1500 ఎకరాలలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో సాగుచేసిన వరిపైర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ప్రభుత్వం ప్రకటిం చిన 24గంటల విద్యుత్ సరఫరా కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, దీంతో బోర్లు, బావుల కింద సాగు చేసిన వరిపైర్లు సైతం ఎండిపోతున్నాయని వాపో యారు. సంబంధిత ఇరిగేషన్, ట్రాన్స్‌కో అధికారు లు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మోతె, మునగాల, నడిగూడెం మండలాల్లో పరిధిలో గల గ్రామాలకు ఎస్‌ఆర్‌సీపీ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఆర్‌సీపీ నీటితో పాటు యాసంగి సీజన్‌కు 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. లేనిఖెడల రైతాంగాన్ని సమీక రించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, భీమపంగు శంకర్, ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రమాదబీమాను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల : కార్మికులు ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని మేడారం గ్రామంలో బీఆర్‌ఎస్ కేవీ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యం లో ఇస్రాం కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇస్రాం కార్డు పొందిన ప్రతి కార్మికుడుకి ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుంచి వారి కుటుంబ సభ్యులకు బీమా సొమ్ము అందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ సుంకరబోయిన స్వాతి, ఎంపీటీసీ మండల రాజేష్, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు లక్ష్మినారాయణ గౌడ్, మధు, రాజేష్, గిరి, అఖిల్, ధర్మయ్య, ఉస్మాన్, సైదులు, వీరస్వామి, శ్రీను పాల్గొన్నారు.

ఎర్రజెండాను వదలని మహోన్నత వ్యక్తి భద్రయ్య


భద్రయ్య స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాగార్జున్‌రెడ్డి

గరిడేపల్లి : రోజుకోక పార్టీ మారుతున్న ఈ రోజుల్లో కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి ఉండి తుదిశ్వాస విడిచేంత వరకూ ఎర్రజెండాను వదలని మహానేత వ్యక్తి భద్రయ్య అని సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రంగాపురం గ్రామంలో భద్రయ్య స్థూప ఆవిష్కరణలో నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. భద్రయ్య చిన్నతనం నుంచి ఎర్రజెండా భావాలకు అంకితమైనప్పటికీ అనేక ఆటుపోట్లు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాం తానికి కట్టుబడి ఉన్నారన్నారు. అన్నారు. రానున్న కాలంలో భద్రయ్య చూపిన స్ఫూర్తితో ముందుకెళ్లి ప్రజా ఉద్యమాలను చేపట్టాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ దేశంలో మతత్వాన్ని నింపుతుంద న్నారు. బీజేపీని తరిమికొట్టే రోజులు కూడా దగ్గ ర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, పార్టీ మం డల కార్యదర్శి యాకుబ్, బోయిళ్ల అర్జున్, సర్పంచు బోయిళ్ల జ్యోతి, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, నరసయ్య, సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఇబ్బందులను తొలగించాలి


రైతులతో కలిసి భోజనం చేస్తున్న ఇస్మాయిల్ గురూజీ

నేరేడుచర్ల : రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్య దర్శి ఇస్మాయిల్ గురూజీ అన్నారు. ఆదివారం మం డలంలోని దిర్శించర్ల సాయిబాబా దేవాలయంలో అన్నంపెట్టే రైతు కార్యక్రమంలో భాగంగా వంద మంది రైతులతో కలిసి భోజనం చేసి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న అటంకాలు, సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెం టనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతును గౌరవించినప్పుడే రాష్ట్రం, దేశం బాగుపడు తుందన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యలను తెలుసుకొని ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా పోరాటాలను చేపడ తామన్నారు. అన్నం పెట్టే రైతులతో కలిసి భోజనం చేస్తూ వ్యవసాయ రంగంలో వారి సమస్యలు, కష్టా లు, నష్టాలను అడిగి తెలుసుకోవడం సంతోషకరం గా ఉందన్నారు. అనంతరం రైతులను కండువాల తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సం ఘం జిల్లా ఇంచార్జీ టేకుల మంజులారెడ్డి, రైతు సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రేమ్‌సాగర్ యాదవ్, .జింకల యాదయ్య, పాండు యాదవ్, సుధాకర్‌రెడ్డి, మల్లిఖా, కవిత, రాము యాదవ్, శ్రీనివాస్, రఘుపతి, నగేష్, విశ్వనాథ్, బలవంత్ రెడ్డి, నర్సింహులు, పాండు, లింగారెడ్డి, ఉర్మిలారెడ్డి తదితరులున్నారు.

డీఎస్పీ కృష్ణయ్య కుటుంబానికి పరామర్శ


సైదయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మావతి

మునగాల : మండలంలోని కలకోవ గ్రామానికి చెం దిన ఇంటెలిజెన్స్ డీఎస్పీ అమరగాని కృష్ణయ్య కుటుంబాన్ని ఆదివారం కోదాడ మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతి పరామర్శించారు. ఇటీవల కృష్ణయ్య తండ్రి సైదయ్య అనారోగ్యానికి గురై మృతిచెందగా ఆదివారం కలకోవలో నిర్వహించిన దశదినకర్మ సందర్భంగా సైదయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిం చారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు భీమపంగు శంకర్. మండవ చంద్రయ్య, ఉప్పుల జానకిరెడ్డి, దొంగరి అప్పారావు, ఉమామ హేశ్వరరావు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నేతల పరామర్శ

అమరగాని కృష్ణయ్యను ఆదివారం పలువురు బీఆర్ ఎస్ నాయకులు పరామర్శించి ఆయన తండ్రి సైదయ్య మృతిపట్ల సంతాపం ప్రకటించారు. వీరిలో కోదాడ నియోయజవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మ తరెడ్డి శశిధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్నేని వెంకటరత్నం(బాబు), మహబూబ్ జానీ, నాగేంద్రబాబు, వట్టికూటి నాగయ్య, రాయి రవి, చలిగంటి రామారావు, యుగంధర్, పత్తిపాక లక్ష్మి నారాయణ, కొంపెల్లి వీరబాబు, గన్నా నరసిం హారావు కందిబండ సత్యనారాయణ, జలగం సుధీర్, ఉన్నారు.

పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి నివాళి

సూర్యాపేట : పోలీస్ అధికారిగా, తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయవేత్తగా ఈ ప్రాంత ప్రజలకు పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో మాజీ ఐజీ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభిమాన ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డారు. ఐజీగా పదవీ విరమణ చేసి తాను పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో చంద్రశేఖర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సూర్యాపేట నియోజకవర్గం లో ఉద్యమానికి ఊపిరిపోశారని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధా కర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, ఆహ్వాన కమిటీ కన్వీనర్, న్యాయవాది నూకల సుదర్శన్‌రెడ్డి, కోక న్వీనర్ పర్వతం శ్రీధర్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లు మధుసూదన్‌రావు, డాక్టర్ ఆదుర్తి రమేష్‌చంద్ర, అడ్వకేట్ శశిధర్, తోట శ్యామ్ ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పట్టణ ప్రముఖులు

దాడులపై హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ దాడులపై హైదరాబాద్‌లోని హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) జస్టిస్ గుండా చంద్ర య్యకు ఫిర్యాదు చేసినట్లు ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదివారం తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ దాడుల విషయమై జస్టిస్ చంద్రయ్య వెంటనే స్పందించి తగిన చర్య లు తీసుకునే విధంగా పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పినట్లు తెలిపారు. తను చేసే సేవా కార్యక్రమాలను మెచ్చుకొని మీలాంటి సేవా కార్యక్రమాలు చేసే నాయకులకు ప్రజలకు అండ గా ఉండాలని చెప్పినట్లు ఆయన వివరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్

హుజూర్‌నగర్ : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల సమ స్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్, జిల్లా కార్య దర్శి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు జె నాగేశ్వ రరావులు అన్నారు. తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ల ఫెడరేషన్ (టీపీఈటీఎఫ్) మండల జనరల్ బాడీ సమావేశం ఆదివారం హుజూర్‌నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ టెక్నీషియన్ల సమస్యలను ప్రభుత్వ అధికారు లు దృష్టికి తీసుకెళతామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వై సైదారావు, ప్రధాన కార్యదర్శిగా ఎం సైదులు, ఉపాధ్యక్షులుగా ఎస్ వాసు, ఎం వీరబాబు, నాగు లు మీరా, సహాయ కార్యదర్శులుగా కె సుధీర్‌రెడ్డి, జె రవి, ఆర్ వీరబాబు, కోశాధికారిగా ఆర్ నరసిం హారావు, కార్యవర్గ సభ్యులుగా ఎం రాగోపి, రాం బాబు, వీరస్వామి, వెంకటేశ్వర్లు, గౌస్, లక్ష్మీ నారాయణ, నాగేశ్వరరావు, వెంకటాచారి, వీరబాబ ులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలువురు టెక్నీషియన్లు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నాగారం : కార్మిక చట్టాలు, సంక్షేమ పథకాల అమ లుకై తిరుమలగిరి పట్టణంలో ఫిబ్రవరి 1న జరిగే ఐఎఫ్‌టీయూ జిల్లా కార్మిక సదస్సును జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా నాయకుడు ముజ్జిగ వెం కటేశ్వర్లు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్మిక సదస్సు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికుల రక్షణ కోసం చట్టం చేసి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా నాయకుడు వేర్పుల కర్ణాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు గంట లింగమల్లు, బొడ్డుపల్లి అనిల్, ఆకుల సుభాష్, షేక్.షరీఫ్, గణేష్, గండమల్ల భిక్షం, బొమ్మగాని జానీ, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

హక్కుల సాధనకు బీసీలంతా ఐక్యం కావాలి


రామరాజును సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : తమ హక్కుల సాధన కోసం బీసీలంతా ఐక్యం కావాలని బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. హుజూర్ నగర్‌లో బీసీ ముఖ్య నాయకు లు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు బీసీలపై చూపుతున్న వివక్షతను గుర్తించి తమ హక్కుల సాధన కోసం ఐక్యం కావాలన్నారు. కేం ద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ జనగణన చేపట్టాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం ఉన్న రిజర్వే షన్‌ను 18శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. అనం తరం ఆ సంఘ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీపీఓ రామ్మో హన్‌రాజు, ఆసంఘ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, మండల, పట్టణ అధ్యక్షులు గడ్డం అంజి, బొడ్డు గోవిందరావు, మహిళా అధ్యక్షు రాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు రాయల వెంకటే శ్వర్లు, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, సుబ్బా రావు, కర్ణ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

సూర్యాపేటటౌన్ : సామాన్య ప్రజల్లో కూడా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా జన విజ్ఞాన వేదిక కృషి చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విజ్ఞానాన్ని ప్రజలంద రికీ చేరువ చేసేందుకు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృ షి అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో సైన్స్‌దృక్ప థాన్ని పెంపొందిస్తూ రేపటి తరానికి మంచి భవిష్య త్తును అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జేవీవీ జిల్లా అధ్యక్షుడు గొళ్లమూడి రమే ష్‌బాబు, షేక్ జాఫర్, శ్రీరామ్ ఆంజనేయులు, శ్రీనివాసారాజు, దుర్గాప్రసాద్, నారాయణ రెడ్డి, దయానంద్, గుండా రమేష్, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుంచి బీఎస్పీని బలోపేతం చేయాలి


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నవీన్

నేరేడుచర్ల : బీఎస్పీ బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో వివిధ పార్టీల నుంచి యువకులు బీఎస్పీలో చేరగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అనంతరం దిర్శించర్ల బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బూత్ కన్వీనర్‌గా నన్నెపంగ హరీష్‌రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షు లు నర్సింహ్మారావు, మండల కన్వీనర్ అమరావరపు వెంకటేశ్వర్లు, నాయకులు కత్తి నాగబాబు, కళ్యాన్ వర్మ, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

సూర్యాపేట : వ్యాపారులంతా కలిసికట్టుగా ఉండి వ్యాపారపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవాలని, పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మూడోసారి గండూరి కృపాకర్ ఎన్నిక కావడం అభినందనీయమని ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియే షన్ అధ్యక్షుడు గండూరి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమా ణ స్వీకారోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గండూరి కృపాకర్ మాట్లాడారు. నాలుగేళ్లుగా అధ్యక్షుడిగా ఉంటూ సంఘ సభ్యులతో కలిసి అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణ అధ్య క్షుడిగా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూదన్, శింగిరికొండ ప్రదీప్ కుమార్, సయ్యద్ షఫీ, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల సుదర్శన్, సహాయ కార్యదర్శిగా దూలం నగేష్, సం యుక్త కార్యదర్శులుగా బొమ్మగాని సైదులు, తేలుకుంట్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అనంతుల రాజేశ్వర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా పాపని యాద గిరి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయ ణ, నూకల మధుసూదన్ రెడ్డి, బండారు రాజా, ముప్పారపు నాగేశ్వర్‌రావు, నూకల వెంకటరెడ్డి, పిసిక వీరయ్య, సంఘ ప్రధాన సలహాదారులు కర్నాటి సురేందర్, మొరిశెట్టి కోటేశ్వర్ రావు, ఈగ వెంకటేశ్వర్లు, సింగరికొండ రవీందర్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.